
బలివాడ కాంతారావు
ఎడబాటు

జాన్ పెపేరా కొడుకు హటలు విని "వద్దు. మనకు యింకొకరి సొ త్తు వద్దు "అన్నాడు, ఫ్రాన్సిస్ యేడవట నికి మొదలెట్టాడు. తల్లి కొడుకుపక్షంవహి ంచింది. "ఇది చర్చి దగ్గర దొరికింది. ఆ(ప్ర భువు వరప్రసాదం. నాకొడుకు దొంగతనం చెయ్యలేదు." అంటూ కొడుకుమ చేరదీసి వా ిచేతిలోని రిష్టువాచీ అందుకుంది.

ఇదేదోఖరీదై నవాచీ లావుంది. బంగారం గొలుసు. అసలువాచీ సంతా బంగారందే. లోపల అంకెలు వజ్రా ం పొదిగి నట్లుమెరు స్తున్నాయ్. దొ రికి మ ంకారంపెరిగి కొన్నా ళ్ళపాటు దీనిని యిసప ఎట్టెలో దాచి, అది పోగొట్టు కున్నవాడు ం గావాచీ విలువ; ఆకా రం, నష్టం మరచిపో ఎ కాలంకి బయటకు తీయవచ్చు అప్పటికి ొడుకూ కా స్తవఎదుగు తాడు. వాచీని భద్రం? వుపయోగిస్తాడు.

అంతవరకూ భార ్యభ ర్తలమధ్య యెటు వంటి ివాదాలూ వుండేవి కావు ఈ వాచీ యింటికి వచ ్చక అప్పుడప్పుడూ మా టా మా టా ుసురు కుంటున్నారు. "మనకు ఏమీ లేద ఎందరున్నారు? పీదొక్కడేనా? వీడు దొంగవాచీ పెట్టుకుని దొంగలా భయంతో మెసలడ మెందుకు? అది పాతమోడలువాచీ అదెందుకు? అంత కన్నా మంచిది కొంటాం, పోలీసులకు అప్ప చెప్దాం లేదా అంటే పే పర్లోయీవార్త వేసే హక్కుదారు వచ్చిలే క పోతాడు "జాన్ యింతగా మాటాడితే ్ రి ఈసడించింది. అంతేకాదు. కొడుకు వూరుకోవటంలేదు. స్కూల్లోకొందరు అడ ిల్లలు కూడా వాచీలు పెట్టుకుని వస్తున్నారట మరి తనకో వాచీ యిమ్మని రోజూమారా ం చేస్తున్నాడు.

"అప్పుదేమవ్వెంతవ సివని? నీక్లాసుపిల్లలే పీదగ్గర వించి లాక్కో ని లేదంటారు.మరో జానెడు యెదుగు-యిస్తా ను"అంది తల్లి.

ఆ జానెడు ఎదిగాక "నావాచీ"అడిగాడు.

"క్లాసులోపీరేంకు ము. మొదటిరేంకుతే ఇస్తాను"

ఫ్రాన్సిస్ క్రమశ ఆ ఏడాది రేంకు తెచ్చాడు. రిపోర్టు చూపించి "వాచీ యిస్తావా ఛస్తావా?" అని కూర్చున్నాడు. గత్యంతరం లేక ద ర్రీ వాచీ బయటకు తీసింది, విదానంగా చు సింది, ఈగొలుసు సరిగ్గాలేకపోవడమే ఎం రో చర్చికిప్రార్థనకు వచ్చినవాడి చేతినించికూడా జారివుంటుంది! అదేగొలుసువాడితే తన కొడుకు చేతినించి కూడా వాచీ జారవచ్చు "వాచీ ఇస్తానుగానీ_ గొలుసు యివ్వనంది". కొడుకు ససేమిరా ఒప్పుకోలేదు. కా స్తగొలుసు సరిజేసి నాలుగు రోజులు ఆమె చేతికి పెట్టుకొని చూసింది. పరుపుమీద కూర్చొని చేతిని జాడించింది. ఐనావాచీ పడిపోలేదు.

ఇంట్లో యేసు ప్రభువు ముందు కొవ్వొ త్తులు వెలిగించి ఆవెలుగులో ప్రార్థనచేసి కొడుకు చేతికి వాచీ కట్టింది. సరిగ్గా సరి పోయింది. "వాచీ సంగతి అలావుండనీ కొడుకు పుష్టిగా పెరుగుతున్నాడు. కాక పోతే ఆగొలుసు వీడికి సరిగా సరిపోవడ మేమిటి? నాకొడుక్కి యేంలేదు? అందం లేదా? బలం లేదా? చదువులో యిప్పుడు ఫస్టు వస్తున్నాడు వాచీ యింటికి వచ్చాక! ఈవాచీకట్టుకుంటే యింకాఅధికం మార్కులు తేడా? వీడికాత యీ తోటలో చేకుకలపతో యింత మంచి యిల్లు కట్టించి వెళ్ళాడు. ఈపెరేరా సదనంలో యెన్ని తరాలవాళ్లు ప్రభువు కరుణవలన నవ్వుతూ హాయిగా బ్రతుకుతారో?"

కొడుకు స్కూలుకు వెళ్ళిపోయినా అదే ధ్యానం. ఎవరి దృష్టి ఆవాచీ మీదపడిందో? ఎవడైనా యిదిదొంగసొత్తనిపోల్చుకుంటే?నా కొడుకు దొంగతనం చేయలేదే. దొరికింది. ఏదైనా దేవుని ప్రసాదం కాకపోతే మనిషికి దొరుకుతుందా? ఆ యిచ్చిన దేముడే దానిని వాడి హక్కు చేస్తాడు." కొడుకు తిరిగి వచ్చాక చేతిలో వాచీ చూసాక మనసుకుదుట పడింది.

"ఎలావుంది యిది చేతికి వుంటే?"

"ఈవాచీకొట్టుకుంటుంటే-నాగుండె చీటు వినిపిస్తోందమ్మా" అన్నాడు.

ఎంత తెలివైన జవాబు, వాచీ వీడి తెలివిని పెంచింది. ఆమరుసటి రోజు ఒక యాపిలుపండు, మరోనాలుగుహెచ్చుపొండ్విచ్చులు లంచ్ పేకెట్లో పెట్టింది. వాడికి అన్నివిధాలా పెరగడానికి ఆహారంహెచ్చు కావాలి. రోజుకురోజూ అందుకే కొత్త పచులను లంచ్ పేకెట్లో చేరుస్తోంది. కొడుకు బాగా తినేవాడని తెలుసు. బాగాతింటు న్నాడని అనుకుంటే ఒక సాయంత్రం యిం టికి రాగానే

"అమ్మా ఆకలి" అన్నాడు.

"అంతలంచీ అరిగి పోయిందా డావా?"

"నాలంచ్ మాక్లాసులో యిద్దరి యిచ్చేసాను పాపం లేక వాళ్ళే కొలేదు."

"ఏమిటీ? నువ్వుతినకుండానే! ం చేసావ్?"

"వాళ్ళ గుండె గడగడలు యమ్మా."

"ఇకముందెన్నడూఇలాచెయ్య తినగా మిగిలితే యియ్యి. కాదన

"ఆ పని అందరూ చేస్తారు న కత యేముంటుంది ?"

డైనింగు టేబిలు మీద బ్రెడ్ రాస్తూ_

"ప్రత్యేకత కోసం ఆకలితో పోతావా? ఇలాంటి పని యిం చెయ్యనని హామీ యియ్యి."

కొడుకు తింటూ నవ్వేశాడు. యిదివరలా అమాయకత్వపు నవ్వు అబద్ధం ఆడుతున్న వాడి వేష తెలుసుకున్న వాడు చూపిస్తున్న కి నవ్వులా వుంది. అది సామాన్యమై కాదు. జీవితంలో యెదిగి అర్థ కున్న నవ్వులా వుంది అన్నిటికీ వెకిలిగా నవ్విన నవ్వు కాదది. నగవు ఆమెలో యెన్నెన్నో ఆ ఆ ఆలోచనలు మరెన్నో అను సృష్టించి, ఆమెను ఉక్కిరి బిక్కిరి

కొడుకులో యేదో మార్పు రా వస్తోందని వూహించింది. బహు మార్పు నూనూగు మీసాల వ రావడం సహజమే అన్నట్లు పరచుకుంది. ఒక ఆదివారం యి గిన సంఘటన తర్వాత కొడుకులో పెద్ద మార్పు వచ్చింది బాబో విచారించింది. కారణం ? ఎప్పుడ తప్పక సమర్థించే వాడు ఈ రోజు సమర్థించాడు. దొ ర్రీ యీ కొడుకు నాటి నుంచీ యింట్లో అన్ని లోనూ యేలుబడి చేస్తూనే ఉం బయటకు వెళ్తే హేండ్ బాగ్ అందించాలి. అదీ యింట్లో అలాంటిది కొడుకు తండ్రి పక్షం




అధికారాన్నంతా అతని పరం చే ‘దన్న అక్కసు మనసులో కల్లోలం లేవదీ ంది.

"ఇది వరకు స్కూలు, యిల్లు. తప్పితే క్రికెట్ ఆడుకొనే వాడు. అ ాంటిది యిప్పుడు యింట్లో సాధారణంగా ః ండడు. క్రికెట్ ఆట మానేశాడు ఎక్కడె క్కడకు వెళుతున్నాడో? ఎలాంటి వాళ్ళ వెంట వస్తున్నాడో? అడుక్కునే వాళ్ళు వస్తే యెంత దొరికితే అంత యిచ్చేస న్నాడు: రోడ్డువార శిలువ ముందు చీకటి ‌డగానే కొవ్వొత్తులు వెలిగించి దైవ కీర్త ా చేస్తు న్నాడు. ఇది వరకు వెళ్ళరా అని తోస్తేగానీ గుడికి వెళ్ళేవాడుకాదు: అదీ చివర్లో ‌ల్చునే వాడు. ఇప్పుడు ముందు వరసలో వుంటు న్నాడు. ఈ వయసులో గిటారు మీద ప్రేమ గీతాలు పాడవలసింది. జా ‌ పాడే వాడు కదా. అలా పాడే, నన్ను ఈ పెరెరా కుటుంబంలోనికి లాక్కొచ్చాడు. ‌రిపీడు ప్రక్కనే వున్న చక్కని చుక్క ఐడా మేనేజెస్ పలకరించినా తలదిం చుకుని పోతున్నాడు. ఇలా మారిపోతాడ కలలో నైనా వూహించలేదు"

"మార్పుకు కారణమేమిటి? ఈవాచీ ఇదిపెట్టుకున్న దగ్గరనించీ తనగురిం చి: తన తల్లిగురించి, తన భవిష్యత్తు గురిం ‌ ఆలో చించటంలేదు. ఇదేదోమాయవాచీల వుంది. ఎవడోశాపం పెట్టివిసిరితే వీడు అందు కున్నట్లున్నాడు. ఇది అసలు బంగా ‌రంవాచీ యేనా?"

ఈ ప్రశ్న జాన్‌కివేస్తే "అవును ‌ది బం గారం వాచీయే" అన్నాడు. బంగార ‌ విలువ రోజురోజుకు పెరిగిపోతోంది. ఇంతవరకూ వాచీపోయిన ‌ట్లుయెవరూపేపర్లో వెయ్యలేదు. పోనీ ఆది ‌ొరికిన చర్చిదగ్గరా అనుకోలేదు. ఫలానా వాడి ‌ పోయిందని తెలిస్తే వాడిని పిలిచియిచ్చే ‌ానికి. కొన్నాళ్ళపాటు ఆగింది. రోజుకురోజు కొడుకు ప్రవర్తనచూస్తుంటే వాడు చెయ్యజారి పోయినట్లున్నాడు. వాడు వాడికోసం బ్రతికేటట్లులేదు. ఆ బంగారం కోసం చూ ‌కుంటే యీ విలువలేని బంగా రం తనకు ‌క్కదు. ఇంక ఆలస్యం చేస్తే లాభం లేదు కొడుకు యింట్లో లేనప్పుడు.

"జాన్! ఆరోజు యింకొకరి సొత్తువద్ద న్నావు. మ ‌కారం కొద్దీ నీమాటవిన్నాను కాదు. నువ్వే గెలిచావు. నేను ఓడిపోయాను. పేపర్లో యీ ‌వాచిదొరికిందని వేస్తే-పాపం! అదెవరిదో ‌ాడు వచ్చి తీసుకుపోతాడు"

"ఇప్పుడ ‌ యెవరి దగ్గరుందో వాడి నడిగావా?"

కొడుకు ఆవాచీని యిప్పుడు నిద్దరపోయి నప్పుడు కూడా వదలడంలేదు. ఈ వాచీ చేతిలో లేక ‌ోతే తలతిరిగిపోతోందిఅదేంటో విలవిల్లాడిపో ‌ాడు. అడిగిలా భంలేదనుకుంది దొంగతనం చేసే-చేసి యెలావదలించు కోవాలి? వాడినే సముదాయించాలి డిన్నర్ సమయంలో

"ఫ్రాన్సిస్! ఆవాచీ"

"ఏవాచీ"

"అదిగో నాచేత నున్నది"

"నాచేతి ‌ో యిప్పుడు వాచీలేదు"

"ఆడివా ‌కాక మరేమిటి?"

"నా ‌హృదయం" అన్నాడు.

ఆక్షణంనించే వాచీని కొడుకునించి వేరు చెయ్యటం అన్నమాటే, ఆలోచనే రానివ్వ లేదు. ఈ వాచీపోతే కొడుకు గుండె ఆగి పోతుంది. ఇలావాడిని చూస్తూ ఆనందించ గల అవకాశం పోతుంది. ఐనా మనసు కల్లోల మైపోతోంది. ఆ కల్లోలం నించి బయట పడడానికి పియానోవాయించిప్రేమ గీతాలు పాడుతోంది.

కొడుకు ఒకప్పుడు యీ గీతాలకోసం చెవి కోసుకునేవాడు. అలాంటి వాడు దూరంగా పోతున్నాడు. మంచి వైను అంటే వాడికి యిష్టం. అదీ తాగడం మానేస్తే ఆ బుడ్డి అంతా దోత్రీయే తాగేసి జాన్‌తో

"నేనింక వాడ్ని కంట్రోలు చెయ్యలేను. నీ కొడుకును నువ్వు కంట్రోల్ చేసుకో" అంది.

జాన్ నవ్వాడు. దోత్రీకి యిప్పుడు నవ్వు విలువ తెలుసు కాబట్టి నవ్వదు. జాన్ నవ్వులో అంతరార్థం ఆమెకు చూచాయగా తట్టినా "ఇది నవ్వవలసిన సమయమేనా?" అంది.

"ఏం?"

"ఇంట్లో యింకొకరి సొత్తు పెట్టుకుని నవ్వుతున్నాం. ఎంత పాపిష్టి వాళ్ళం." ఈ మాటకు జాన్ ఫక్కున నవ్వాడు

"నీ నవ్వులు నాకు అర్థం కావటంలేదు. వాటిని ఆపుతావా లేదా" అంది కటువుగా.

"వాచీ నేను పెట్టుకోలేదు. నువ్వు పెట్టు కోలేదు. పెట్టుకున్న వాడిని పుణ్యాత్ముడిగా ప్రజలు భావిస్తున్నారు. ఆ పుణ్యాత్ముడు అది పరాయి సొత్తని మరచి అది షట్టుకతో దేవుడు ప్రసాదించిన హృదయంగా భావి స్తున్నాడు. మరి పాపిష్టి వాడినన్న తలపు వాడికెక్కడున్నది? మనం యిద్దరం అలా అనుకుని వున్న కాస్త ఆనందానికి యెందుకు దూరమౌతున్నాం?"

"ఈ దొంగ సొత్తు నా కొడుకు జీవి తాన్ని యింతగా మార్చేస్తుందని అనుకుని వుంటే....?"

"నేరస్థులను శిక్షించడానికి సృష్టింపబడ్డ శిలువ ఏసు ప్రభువును తాకి యెంత విలువ తెచ్చుకుంది" అన్నాడు జాన్.

"నా కొడుకు పుణ్యాత్ముడా? ఆ వాచీ యెవరిదో అతను పుణ్యాత్ముడా?"

జాన్ జవాబు చెప్పలేదు. దోత్రీ చెప్తావా లేదా అన్నట్లు వదల్లేదు.

"ఒక మనిషి పాపి, యింకొకడు పుణ్యాత్ముడు అని తేల్చడానికి మనకేం జ్ఞానం వుంది? అధికారం వుంది? అంతా ఆ ప్రభువే నిర్ణయిస్తాడు."

"నీ కొడుకు ఇలా పవరిస్తున్నాడంటే ఆశ్చర్య పడవలసింది లేదు," అని లుగ్గా వెళ్ళిపోయి పియానో మీద విషాద గీతాలు ఆలాపించింది.

ఫ్రాన్సిస్ చేస్తున్న మానవ సేవ వలన తోటి మానవుల హృదయాలలో చోటు చేసుకున్నాడు. ఈ కుర్రాడు మాట్లాడింది తక్కువ. చేసింది హెచ్చు. చేసింది చెప్పి చెయ్యలేదు. చెయ్యనిది పూరుకోలేదు. నెమ్మదైన వాడు. ఆ నెమ్మదిలో హుందాతనం మెరుస్తోంది. వీడి పేరు యీ గోవాలో కేథలిక్ క్రైస్తవ మత గురువులను తయారుచేసే విద్యాలయం వరకూ వెళ్ళింది. అందులో చేరమని ఆహ్వానం వచ్చింది. ఆధ్యాత్మిక జీవితానికీ, ప్రభుసేవకు అంకితం కావడానికి అనువైన బోధనలు చేస్తారు అక్కడ.

దోరీ యెంత మాత్రం ఒప్పుకోలేదు. "మానవమాత్రులం మన చేతిలో యేంవుంది? అంతా దైవకృప" అన్నాడు జాన్. ఆమె అతనిపై విరుచుకుపడ్డా అడ్డుకునే చేతులు బలహీనమైనవి కావు. ఆమెబంధాలు అప్పుడే తెగగొట్టుకుని ఒక విశాల దృష్టితో యీ విశాల ప్రపంచాన్ని ఫ్రాన్సిస్ దర్శిస్తున్నాడు. నాలుగేళ్ళ యీ శిక్షణ అయ్యాక ఒక ప్రతిజ్ఞ తీసుకున్నాడు. ఈ ప్రతిజ్ఞ ప్రకారం ఫ్రాన్సిస్ బ్రహ్మచారిగా బ్రతికి అందరికంతో దేవుని ఆజ్ఞలను శిరసావహించాకి కొత్త జీవితం ప్రారంభించాడు. తరువాత ఒక ఏడాది పాటు మత ప్రచార సంబంధమైన విషయాల్లో ప్రత్యక్షంగా అనుభవం సంపాదించాడు. దాని తరువాత నాలుగేళ్ళ క్రైస్తవ మత శాస్త్రం అభ్యసించి దేవుని యెడ మానవుడు చేయవలసిన విధులను తెలుసుకున్నాడు.

ఇదంతా అయ్యేసరికి ఫ్రాన్సిస్ యువకుడైనా వయసుకు మించిన హుందాతో కనిపిస్తున్నాడు. ఇక ఆ సంఘంలో ఫాదర్‌గా ఆమోదు చెయ్యవలసిన రోజు వచ్చింది. దోరీ వీడి గురించి పుట్టిన దగ్గరనుంచి యెన్నెన్నో కలలు కన్నది. ఎంతో గర్వంతో పెంచింది. అపురూపమైన కోడలు యింట్లో వుంటుందని ఆశించింది.



అప్పుడు యింట్లో పియానో నిత్యం మోగేది. రకరకాల వంటల వాసనలతో చుట్టుపక్కలెందరి నోళ్ళలోనో లాలాజలం వూరేది. క్రిస్టమస్ పండగరోజుల్లో దీపాలసమయంలో క్రిస్టమస్ చెట్టు నిండా బహుమతులు వ్రేలాడేవి. మనుమలూ, మనుమరాళ్ళూ ఆ చెట్టు చుట్టూ గెంతుతుంటే తనూ వాళ్ళతో గెంతాలనుకుంది.

అన్ని ఆశలు పెట్టుకున్న తల్లి కొడుకు ఫాదర్ అయ్యేరోజు ఆ వంటను యెలా చూడగలుగుతుంది? ఆ పని చెయ్యడానికి యెందరు లేరు? తన ఒక్కగాని ఒక్క కొడుకే తనకు కాకుండా పోవాలా? ఆరోజు ఒంటరిగా వెళ్ళవచ్చిన జాన్‌తో యెంత సేపయినా మాట్లాడలేదు. దోరీ యేమైనా అడుగుతుందని అక్కడే యిటూ అటూ తిరిగాడు.

ఈ ఎడబాటుకు ఏడ్చి ఏడ్చి చివరకు అడిగింది "ఇంకా చేతిలో ఆ వాచీయే పెట్టుకున్నాడా?"

"అదే."

"ఏది పెట్టుకుంటే ఏమిటి? ఏది పెట్టుకోకపోతే ఏమిటి? ఈ మాయదారి వాచీ నా కొడుకుని మాయలో ముంచేసింది" అలా అంటూనే ఏడ్చేస్తోంది. జాన్ ఓదార్చలేదు. అతనిలోనూ యించు మించు శాశ్వత యెడబాటును అనుభవించే మనోబలంలేదు. మౌనంగా యింటి ముందు నిల్చుని ఇంటి వేపు చూసేవాడు. కొడుకు స్వయంగా వేసిన యింటి ముందు రంగు రంగుల గులాబీ తోట. ముద్ద మందారాలు. ఎక్కడ ఒక అందమైన అడవి తీగ కనిపించినా తెచ్చి నాటేవాడు. "ఏది కదలినా, ఏది ... నా, ఏది అరచినా_ ఏదో నిజం ... నట్లు వినిపించినట్లు శ్రద్ధగా చూసేవాడు వినేవాడు. ఇవన్నీ వదలి యీ అ... మమ్మల్ని చూడమని, అలా చూసి ... భావం అర్థం చేసుకోమని వెళ్ళాడు

రెవరెండ్ ఫాదర్ జోసెఫ్ ...టో కొత్తగా వచ్చాడు. ఇదివరకు "సె...కీ" లోనే ఫాదర్‌గా వుండేవాడట. అ...గర ఫ్రాన్సిస్‌ని వేశారు. ఫాదర్ పింటో ... తు నెరసినా ఓపిక తగ్గలేదు. ప్రతి ...లో దయారసం వుట్టిపడుతోంది పిం...య వలసిన పనులన్నీ సరిగ్గా అను...మయానికే చేస్తున్నాడు. అతని గదిలో ... గడియారంలేదు. చేతరిష్టువాచీగానీ, ... చ్చిగానీలేదు. ఒకసారి మనసు తట్టుకోలే... చ్చి లేకుండా యింత కరెక్టు టైముకు ప...న్నీ యెలా చెయ్యగలుగుతున్నారని ఫ్రాన్సిస్ పింటోను అడిగితే నవ్వేసాడు. ఇ...అన వ్వు అర్థంవూహిస్తుండగానేఒకరోజుఫ్రాన్సిస్ చేతివాచీ కనపడలేదు. ఎలా వచ్చిందో అలా పోయినట్లైంది. తను మెసలిన చోటులన్నీ వెతికాడు. వెతికిన కొద్దీగుండె బరువెక్కిపోతోంది. మనసు మండిపోతోంది. కాళ్ళు చేతులు వణికిపోతున్నాయి తను యింతవాడు కావడానికి ఆ వాచీ నిత్యం తనగుండెలో కొట్టుకోవటమే కారణం. ఆ ధ్వనిలో దైవ స్వరం వినిపిస్తుండేది. అది యిప్పుడు దూరం కాగానే అంతా అపసవ్యం అయిపోయింది. మూడో అంతస్తు యెక్కి అక్కడ నించి వృత్తరంవేపు చూసాడు. కొండ చరియలలో వచ్చని కొబ్బరితోటల మధ్య ప్రవహించే




మాండవీనది పాయలు. ఈ అపరూపమైన దృశ్యం ఒకప్పుడు కదంబరాజుల గోప పట్టణం. ఇప్పుడు గోవా-వేల్హా. పవలు కదిలే నదిఒడ్డునకున్న ఆ మహోన్నత కట్టడం—బాంజీసస్ చర్చి అందులో వెండిపేటికలో చలవరాతికట్టడంపై వెలుగొందుతున్న సెయింటు ఫ్రాన్సిస్ క్జేవియర్‌ను తలచుకుని ఫ్రాన్సిస్ మొక్కాడు. తనహృదయాన్ని మళ్ళీ గూటికి చేర్చమన్నాడు.

"రెండురోజులై కనిపించడమే మాని వేసావు ఏమైంది?" అడిగాడు ఫాదర్ పింటో,

"నాచేతి వాచీ పోయింది"

"ఎలా పోయిందీ?"

"తెలీదు."

"నాయనా! పాదరీ తనదేదోపోయిందని యెప్పుడూ అనకూడదు— తనదంటూ ఏమీ వుండదు కనుక"

ఫ్రాన్సిస్ తలదించాడు. ఆమరునటి రోజు రెండో అంతస్థుమీదవున్న చర్చిలో దేవ ప్రార్థనసమయంలో రెవరెండ్ ఫాదర్ పింటో ఒక విషయం చెప్పుకొచ్చారు.

"బ్రదర్స్! మనం ఎప్పుడూ ఎడబాటుకు వెర్రివాళ్ళమై కలత చెందుతాం—భౌతికంగా మనముందున్న వస్తువునో, విషయాన్నో పోగొట్టుకున్నందు బాధపడ్డంతో మనం మన ఔన్నత్యానికి చేరుకోలేము— భౌతికంగా విలువయినది చేజారి పోయినప్పుడు, మానసికంగా ఉన్నతంగా కనిపించే భగవంతుడిని గురించి ఎంతలా బాధపడి ఎదురు చూస్తే మనం ఆయనకి అంతగాదగ్గరవుతాం. ఈ విషయం చెబుతుంటే నా చిన్నతనం గుర్తొస్తోంది— ఓసారి మా తండ్రిగారునాకొవిలువైన పుస్తకం ఇచ్చారు. నేనెంతో మెచ్చిన ఆ "విలువ" పోవడంలో నామనసు చికాకయింది-క్రమేపీ అమూల్యమైన, అత్యంత విలువైన హృదయంలో భగవంతుడిని తెలుసుకోడంతో, పాతబాధ మరిచి దేవుడిపై దృష్టినిలుప గలిగి మానవ సేవలు చేయ గలిగాను. అప్పటి నుంచి క్రమశిక్షణతో గడుపుతూ "భౌతిక విలువని" పోగొట్టుకుని "ఆత్మ విలువ అయిన దేవుణ్ణి తెలుసుకోగలిగాను" అవిధంగా మన మమకారం భౌతిక విలువల పై గాకుండా పెంచుకోవాలి.

ఫ్రాన్సిస్ యీ జీవితానుభవం స్పష్టంగా విన్నా యింకా అతనిలో మమకారం చావలేదు. అటూయిటూ అటూ తిరుగుతున్నాడు. పదంబరు సాయంత్రం చర్చిభవనం ముందుగా వున్న మనోహరమైన తోట ఒడ్డునకూర్చుని వందలాది మనుషులు దిగువ నించి యీ కొండపై మెలికలుతిరిగిన చక్కని తారు రోడ్డు మీద నించి వస్తుంటే చూస్తున్నాడు. ముసలి ముసలి, నవ్వుతున్న పావలా ఆయాసం అనుకోకుండా కదలుతున్న ముసలి వాళ్లు. స్వాభావికంగా తెల్లబడిన జుత్తును సహించలేక కావి నలుపు పూసుకున్నవాళ్ళు ఇంకా యెందరెందరో యువకులు, యువతులు యీ దేవునిసేవకు వున్న మందిరానికి వస్తున్నారు. వాళ్ళవస్తున్న కొండ చెరియలో ఒకప్పుడు గోపతేశ్వరగుడి వుండేదట ఈ కొండపై శివాలయం వుండేదట ఆరోజుల్లోనూ ప్రజ యిలాగే వచ్చివుండేవారు

"ఆనాడు, యీనాడూ, ఏనాడైనా మనుషులెందుకొస్తారు?" ఈ ప్రశ్న ఫ్రాన్సిస్ వేసుకుని పడమటి ఆకాశం వేపు చూసాడు. సూర్యుడ్ని మబ్బులు కప్పుకున్నయ్. "ఈ మనుషులంతా విన్నవించుకోడానికి వస్తున్నారు. ఏమని? తమకు రావలసినదీ, దక్కవలసినదీ యెవరో కాజేసారని—కీర్తి, వున్నతి, ఆర్జన. యిలా యెన్నో తమకు చెందకుండా పోతున్నాయని మనిషి జీవిత కాలం బాధపడుతూంటాడు. ఈ ప్రార్థన అవి రాబట్టుకోడానికే అయితే మనిషి జీవితంలో తన ప్రాణాన్ని కాజేసిన వాడు యెంత గొప్ప దొంగో? చావుతో మమకారాలన్నీ పూర్తిగా దొంగ కప్పచెప్పే బదులు, బ్రతికి వుండగా యీ మమకారాలను దేవుని పరం చేస్తే యీ బాధ తగ్గుతుంది కదా!"

ఇలా ఆలోచించుకుని ఫ్రాన్సిస్ వాచీ యెడబాటును మరచిపోడానికి ప్రయత్నించాడు. రెండు రోజులు పోయాక ఉదయం ప్రార్థనలు జరిగాక ఫాదర్ పింటో ఫ్రాన్సిస్‌ను తనతో రమ్మన్నాడు. తన గదిలోనికి తీసుకువెళ్ళి టేబిలుమీద నున్న వాచీని చూపిస్తూ,

"ఇదేనా నీ పోయిన వాచీ?" అని అడిగాడు.

"కాదు. ఇది నా వాచీ కాదు."

"సరిగ్గా చూడునాయనా! ఇది నీవాచీలానే వుంది"

"కాదు. ఇది నావాచీ కాదు"

"నేను వచ్చిన కొత్తలో యీ వాచీనే నీచేతిలో చూసినట్లుగుర్తు"

"కాదు. ఇది నావాచి కాదు"

"అయితే యిదెవరి వాచి?"

"నాకు తెలియదు."

"ఒకప్పుడు నీ చేతనున్నది యీవాచి కాదని అనగలవా?"

"ఉందేవి. అది యెవరో ఒక మహానుభావుడి వాచి అయ్యుండాలి. అదినాకు ఒక చర్చిదగ్గర దొరికింది. మమకారంతో దాన్ని దాచుకున్నాను. కొన్నాళ్ళ తరువాత అది చేతికి పెట్టుకున్నాకనే మానవసేవ చెయ్యాలని ధ్యాస పుట్టింది."

"ఇప్పుడు పోయినవాచి దొరికిందికదా-తీసుకో"

"ఇప్పుడుదాని అవసరంనాకు లేదు. పేపర్లో ప్రకటిద్దాం. ఎవరిదైతే వాళ్ళ వచ్చి తీసుకపోతారు"

"ఆ వాచీ హక్కు-దారికి కూడా యిప్పుడు యీ వాచి అవసరం లేదు"

ఫ్రాన్సిస్ మోకాళ్ళపై పడి

"నా అపరాధానికి క్షమించండి. నావలన మీరెంత బాధపడ్డారో!" అన్నాడు.

'ఈ సహాయ నీవు చేయబట్టి ప్రభువు దగ్గరగా కదలడానికి అవకాశం కలిగింది. దగ్గరగా వచ్చువానికి ప్రభువుయెంతమాత్రం త్రోసివేయడు. నీమే ఋకుకృతజ్ఞుణ్ని' అంటూ పాదర్ పింటో ఫ్రాన్సిస్‌ని లేకనెత్తి ఆప్యాయతతో దగ్గరగా తీసుకున్నాడు. ✱